క్లుప్తంగా

22 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించినట్లు పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత బుధ, గురువారాల్లో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 22 మందిని అదుపులోనికి తీసుకున్నారు. పట్టుబడిన వాహనదారులను శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 22మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

వ్యక్తిగత సమాచారం షేర్ చేయకండి


అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

నారాయణఖేడ్: సోషల్ మీడియాలో బాలికలు, మహిళలు వ్యక్తిగత సమాచారం షేర్ చేయకూడదని ఖేడ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నారాయణఖేడ్‌లోని సాహితీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ క్రైం, షీటీంలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న లింక్‌లను గుర్తుతెలియని వ్యక్తులు పంపిస్తే వాటిని షేర్ చేయకూడదని, గుర్తుతెలియని వారి నుంచి వచ్చే వీడియో కాల్స్‌కు కూడా స్పందించవద్దన్నారు. సైబర్ క్రైం బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను చైతన్యవంతం చేయాలి



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న కృష్ణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంగారెడ్డి టౌన్: సాహితీ కార్యక్రమాలకు విస్తృతపరిచి విద్యార్థులను చైతన్యవంతులుగా తయారు చేయాలని డీసీఈబీ సెక్రెటరీ లింబాజి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని పోతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింబాజీ మాట్లాడుతూ సాహితీ కార్యక్రమాల నిర్వహణలో తెలుగుపోరం ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న కృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సంగారెడ్డి టౌన్: సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్ట్ విభాగంలో పనిచేసిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శేషాద్రి డిమాండ్ చేశారు. ఐదో రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసిన ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10లక్షలు, ప్రమాద బీమా 5లక్షల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వంటావార్పును నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు పదోన్నతి


బక్కన్నకు స్టార్ ధరిస్తున్న ఎస్పీ రమణకుమార్

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బక్కన్నకు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ రమణకుమార్ బక్కన్నకు స్టార్‌ను ధరించారు. విధినిర్వహణలో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్పీ ఆకాంక్షిస్తూ అభినందించారు.

నేడు వీరభద్రస్వామి 3వ వార్షికోత్సవం

మునిపల్లి(అందోల్): ఈ నెల 10వ తేదీన వీరభద్రేశ్వరస్వామి 3వ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్టు చీలపల్లి సర్పంచ్ వీరన్నపాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

● ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం వావిలాల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, జంగంపేట గ్రామంలో హెటిరో సంస్థ సౌజన్యంతో రూ.45లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పల్లెలు నేడు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీగా ఏర్పడిన నాటి నుంచి జంగంపేట గ్రామంలో నేటివరకు రూ.2.50కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.45లక్షల నిధులను కేటాయించిన హెటిరో డ్రగ్స్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, పంచాయతీ రాజ్ డీఈ సురేష్ పాల్గొన్నారు.

గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి కృషి

పటాన్‌చెరు: గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు మేలే చేసే విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీవేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ ఉపేందర్, వైస్ఎంపీపీ స్వప్నశ్రీనివాస్, ఆత్మకమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి


ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ప్రభుత్వం ప్రజలకు అందించే సేవల విషయంలో అధికారులు సమన్వయంతో పని చేయలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లోని ఆర్డీఓ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో నిరుపయోగంగా ఉన్న పాత గురుకుల భవనానికి మరమ్మతులు చేసి ఆ భవనంలోకి మార్చిన ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్, తహశీల్దార్ దేవదాస్, ఆర్ఐ శ్యాంరావు, రాజుపటేల్, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, కో‌ఆప్షన్ సభ్యులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తడ్కల్ మండల పరిధిలోని గాజుల్‌పాడ్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం సంజీవన్‌రావుపేట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగారం అంజయ్య కూతురు ఇటీవల అకస్మాత్తుగా మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ ఎంబరి విఠల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కురుమలను గుర్తించే పార్టీలకే మద్దతు


మాట్లాడుతున్న కురుమ యువత నాయకులు

నారాయణఖేడ్: కురుమ సామాజికవర్గాన్ని గుర్తించి రాబోయే ఎన్నికల్లో టికెట్లు కేటాయించిన పార్టీలకే ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి గెలిపిస్తామని కురుమ సంఘం, కురుమ యువత నాయకులు స్పష్టం చేశారు. నారాయణఖేడ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురుమ యువత జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దశరథ్ కుర్మ, ఖేడ్ డివిజన్ అధ్యక్షులు నర్సింహులు, ఉపాధ్యక్షుడు దత్తు, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు మల్లొండ మాట్లాడారు. నారాయణఖేడ్ నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం దువునూర్ లక్ష్మణ్ దరఖాస్తు చేసినందునా పార్టీ అయనకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీ టికెట్ కేటాయించిన పక్షంలో ఆయన గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. ఖేడ్ నియోజకవర్గంలో తమ సామాజికవర్గం ఓటర్లు 40వేల వరకు ఉంటాయని తెలిపారు. బీఆర్ఎస్ ఒక్క టికెట్ కూడా తమ సామాజికవర్గానికి కేటాయించలేదని వాపోయారు. ఖేడ్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న దేవునూర్ లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ తనకు టికెట్ కేటాయిస్తే తమ సామాజికవర్గం పార్టీలకు అతీతంగా పూర్తి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

● ఎమ్మెల్యే చంటి కాంత్రికిరణ్


ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు అని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం జోగిపేటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో 135 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని కొనియాడారు. సీఎం కేసీఆర్ విద్యారంగలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా అన్నివర్గాల పేద బిడ్డలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో నెలకొల్పిన గురుకులాలు నేడు దేశానికే రోల్‌మాడల్‌గా నిలిచాయని గుర్తు చేశారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని వివరించారు. టీఎస్‌టీపీసీ చైర్మన్ మఠం భిక్షపతి, ఎంపీపీలు బాలయ్య, చైతన్యరెడ్డి, మమత, కృష్ణవేణి, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మానయ్య, జెడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్‌చైర్మన్ ప్రవీణ్, ఎంఈఓలు కృష్ణ, అంజయ్య, దశరథ్, శ్రీనివాస్, భిక్షానాయక్, నీలకంఠం, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దేవిసింగ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సాబీర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వట్‌పల్లి(అందోల్): అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని బృందావన్ కాలనీలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగుకాలువల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను సన్మానించారు. బృందావన్ కాలనీ అధ్యక్షుడు అల్లే శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్‌చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు మాధవి వెంకటేశం, నాగరాజు, దుర్గేష్, చందర్, నాయకులు నాగరత్నంగౌడ్, రవీంద్రగౌడ్, లక్ష్మణ్, బిర్లా శంకర్, కాలనీ కార్యదర్శి సత్యప్రకాష్, సభ్యులు జగదీశ్వర్, లక్ష్మణ్, విజయ్, శ్రీనివాస్, అరుణ్ పాల్గొన్నారు.

రేపు చాకలి ఐలమ్మ వర్ధంతి

సంగారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఈ నెల 10న నిర్వహించనున్నట్టు కలెక్టర్ శరత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

ప్లీనరీకి తరలిన విద్యార్థులు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డిలో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు శుక్రవారం పట్టణం నుంచి విద్యార్థులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్లీనర సమావేశాలను కొంతమంది మతోన్మాదులు అడ్డుకోవాలని చూడడం దురదృష్టకమన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి


తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11నుంచి నిర్వహించే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పటాన్‌చెరు తహసీల్దార్ భాస్కర్‌కు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో పటాన్‌చెరు, సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట, నారాయణ్‌ఖేడ్‌లలోని అంగన్‌వాడీ ప్రాజెక్ట్ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు కలిపి 6వేల మంది ఉన్నారన్నారు. 30, 40 ఏళ్లుగా పని చేస్తున్నా కనీస వేత నం అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచ ర్లు విటలమ్మ, రాణి, అక్షదా, సుగుణ, మంజుల, స్వరూప, పద్మ, లక్ష్మీ, నవనీత పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

రాయికోడ్(అందోల్): అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండల అంగన్‌వాడీ టీచర్ల సంఘం సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంజుల, శోభ, సక్కుబాయి, అంజమ్మ పాల్గొన్నారు.

ముగిసిన తేనెటీగల పెంపకం శిక్షణ



శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న శాస్త్రవేత్తలు

జహీరాబాద్: తేనెటీగల పెంపకంపై శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. మండల పరిధిలోని దిడిగి గ్రామ శివారులోని డీడీఎస్-కేవీకేలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు స్నేహలత, శైలజ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై గత ఐదు రోజుల పాటు ఇచ్చిన శిక్షణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తేనెటీగల పెంపకం దారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలను అందిస్తున్నాయన్నారు. వీటిని ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో తేనెటీగలకు అనుకూలంగా ఉండే పంటలు వేసుకోవాలని వివరించారు. తేనె ఉత్పత్తులు, వాటి ఉపయోగాలు, మార్కెటింగ్, తేనె తీసే యంత్రాల గురించి వివరించారు. సిబ్బంది ఇ.స్వామి, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన రూ.30 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.13 కోట్ల నిధులతో చెరువుల అభివృద్ధితో పాటు విద్యుత్‌నగర్ నుంచి తెల్లాపూర్‌కు వెళ్లే మార్గంలోని రైల్వే అండర్ బ్రిడ్జి విస్తరణ పనులు, కొల్లూరు నుంచి ఈదుల నాగులపల్లి వరకు విద్యుత్ దీపాలు, రోడ్డు మరమ్మతులు, వెలిమెలలో కాలువ పనులు చేపట్టేందుకు సమావేశంలో తీర్మానం చేసినట్టు వివరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోర్టు తీర్పు అమలు చేయండి

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రమైన వెల్దుర్తిలో సర్వే నంబర్ 2,332లో చేపడుతున్న దుకాణ సముదాయం పనులకు సంబంధించి హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలంటూ వెల్దుర్తికి చెందిన ఎస్ఆర్ఐ రవికుమార్ తల్లి వెంకటలక్ష్మి, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వెల్దుర్తి పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి కోర్టు ఉత్తర్వుల ప్రతిని సెక్రటరీ బలరాంరెడ్డికి అందజేశారు. సర్వే నంబర్ 2,332లో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి కన్వర్షన్ అనుమతులు రద్దు చేసి సర్వే చేపట్టాలని కోర్టు ఆదేశించినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాకోర్టు


ప్రజాకోర్టు నిర్వహిస్తున్న నేతలు

సంగారెడ్డి మున్సిపాలిటీ : బీఆర్ఎస్ వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాకోర్టు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుం కుమార్ జడ్జిగా ప్రజల సమస్యలను తెలుసుకుని తీర్పునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తూర్పు నిర్మలాజగ్గారెడ్డి, పీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, మాజీ కార్యదర్శి తోపాజి అనంతకిషన్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ కూన సంతోష్, ఎంపీపీ లావణ్య దుర్గేశ్, పట్టణ అధ్యక్షుడు జార్జ్ మాథ్యూస్, కౌన్సిలర్ ఉదయభాస్కర్, మండల అధ్యక్షుడు బుచ్చిరాములు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

హత్నూర: వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

నారాయణఖేడ్: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నారాయణఖేడ్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చప్పన్‌భోగ్ ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు.

హత్నూరలో..

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **బీజేవైఎం పట్టణ అధ్యక్షుడిగా రుషబ్**

జహీరాబాద్ టౌన్: బీజేవైఎం జహీరాబాద్ టౌన్ అధ్యక్షుడిగా రుషబ్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా నీలేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ కార్యాలయంలో శుక్రవారంలా పార్టీ నాయకులు నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రనాయక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమఅనిల్, నియోజకవర్గం కన్వీనర్ నరేష్‌పాటిల్, నాయకులు వేణు ఖడ్కె పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

జహీరాబాద్: సామాజిక సమరసత ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు బర్దీపూర్ ఆశ్రమంలో శుక్రవారం ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి మహరాజ్, సమరసత సంస్థ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పనులు

జహీరాబాద్ టౌన్: మండలంలోని శేఖాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సీసీ రోడ్లు, మురుగు కాలువల పనులకు రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరైనట్టు సర్పంచ్ చిన్నరెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

విద్యార్థులకు భగవద్గీత పోటీలు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో శుక్రవారం భగవద్గీత శ్లోకాలపై పోటీలను నిర్వహించారు. పట్టణంలోని మహీంద్ర అకాడమి, డాక్టర్ ఆర్ఎల్ఆర్, సంగమిత్ర, గాంధీ మెమోరియల్, విద్యాభారతి తదితర పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

ధనసిరి గ్రామంలో మేరా మట్టి మేరా దేశ్

జహీరాబాద్ టౌన్: దేశరక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను గౌరవించుకునేందుకు ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్, నాయకులు రామన్న, మల్లికార్జున్ స్వామి, సిద్దప్ప, సుధాకర్, సంతోష్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్: సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌పై దాడిచేసిన ఏబీవీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పాట్టి ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో జీర్ణించుకోలేకే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు.

రేపు సర్వసభ్య సమావేశం

మునిపల్లి(అందోల్): ఈ నెల 11వ తేదీన ఎంపీపీ శైలజాశివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ హరినందన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు.

నేడు రామాయణ కథ ముగింపు

నారాయణఖేడ్: ఖేడ్‌లోని భూమయ్య కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయంలో 40 రోజులుగా కొనసాగుతున్న రామాయణకథను శనివారం ఉదయం 9గంటలకు ముగించనున్నట్టు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

14 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 14 మందికి కోవిడ్ ర్యాపిడ్ ఆంటీజన్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకులు మనోహర్ తెలిపారు. అదేవిధంగా 9 మందికి ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తులు


దరఖాస్తు సమర్పిస్తున్న విజయపాల్‌రెడ్డి


దరఖాస్తును అందజేస్తున్న శ్రీకాంత్‌గౌడ్

నారాయణఖేడ్: నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసేందుకు ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా మండలాల బాధ్యులతో కలిసి హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో పార్టీ టికెట్ కోసం దరఖాస్తును సమర్పించారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిశారు.

పటాన్‌చెరు టౌన్‌లో..

పటాన్‌చెరు టౌన్: నియోజకవర్గం నుంచి బీజే పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కా ర్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు కోటి శంకర్, భారతి నగర్ 111 డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, రామచంద్రపురం 112 డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్, పటాన్‌చెరు పట్టణ 113 డివిజన్ అధ్యక్షుడు నాగరాజుయాదవ్, పటాన్‌చెరు మ ండల అధ్యక్షుడు కావలి వీరేశం, జిన్నారం మ ండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.